# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023

YADADRI BHUVANAGIRI

పేజీలు : 12
PAGES


**సీఎం కేసీఆర్ పరిపాలనలో అద్భుతాలు సృష్టిస్తున్నారని, ఆరేండ్లలోనే అరవై ఏండ్ల పురోగతిని సాధించి పెట్టారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.** సోమవారం యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో గిరిజన రైతులకు పోడు భూముల పట్టాల పంపిణీని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. చౌటుప్పల్, తుర్కపల్లి, నారాయణపురం మండలాల్లోని 205 మంది లబ్ధిదారులకు 213 ఎకరాల భూమికి పట్టాలు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. సురక్షిత తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, రవాణా సౌకర్యం, విద్య, వైద్య అవకాశాలు మెరుగుపడ్డాయని తెలిపారు. స్వరాష్ట్రంలో గిరిజనులు, గోండులు, ఆడవిబిడ్డల జీవితాల్లో వెలుగులు నిండాయని చెప్పారు. పోడు పట్టాల పంపిణీతో దశాబ్దాల గిరిజనుల కల నెరవేరిందని అన్నారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజనులకు వెంటనే రైతు బంధు పథకం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ పాపం నాటి పాలకులదేనని, ఆరు సంవత్సరాల్లోనే మిషన్ భగీరథ తెచ్చి దానిని మటుమాయం చేశారని అన్నారు.

*– యాదాద్రి భువనగిరి, జూలై 3 (నమస్తే తెలంగాణ)*



కలెక్టరేట్‌లో గిరిజనులకు పోడు భూమి పట్టా అందిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ప్రభుత్వ విప్ సునీతామహేందర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ సందీప్‌రెడ్డి


భువనగిరిలో ప్రత్యేక అలంకరణలో దత్త షిరిడీ సాయి మందిరం

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

గురుపౌర్ణమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సాయి బాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.

- లోపలి పేజీల్లో..

### పట్టా పుస్తకం వస్తదనుకోలేదు

పోడు భూములకు పట్టాలిస్తరనుకోలె. నా పేరుపై పట్టా పుస్తకాన్ని చూస్తాననుకోలేదు. ఎన్నో ఏండ్ల నుంచి పోడు భూముల సమస్య పరిష్కారం కోసం మా తాత, తండ్రులు ఎదురుచూసిండ్రు. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మా బాధలు అర్థం చేసుకున్నడు. పట్టాలిచ్చినందుకు ధన్యవాదాలు. తెలంగాణ వచ్చిన తర్వాత మా తండాలు మంచిగైనయి. రోడ్లు వచ్చినయి. ఇంటికే నల్లా నీళ్లు వస్తున్నాయి. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– బానోతు తాల, పల్లగుట్టతండా, సంస్థాన్ నారాయణపురం మండలం



# ఆరేండ్లలో అరవై ఏండ్ల అభివృద్ధి

- గిరిజనులపై పోడు కేసులు ఎత్తివేత
- అడవులను పెంపొందించి పచ్చదనం పెంచాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- 128 మంది గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ

మధ్య పేజీల్లో..

**పరిపాలనలో అద్భుతాలు సృష్టించిన సీఎం కేసీఆర్**

- తండాలు గ్రామ పంచాయతీలుగా మార్పు
- విప్లవాత్మకమైన చర్య
- ఆరేండ్లలోనే ఫ్లోరోసిస్ మటుమాయం
- పోడు భూముల పట్టాదారులకూ రైతుబంధు



## ఐదు రోజుల్లో రూ.748.10 కోట్లు

- ఐదు ఎకరాల్లోపు రైతులకు అందిన రైతు బంధు
- పంట పెట్టుబడి కష్టాలు తీర్చుతున్న ప్రభుత్వం

6లో..

# కరువు నేలలో జలసిరులు పారేలా..

- ముమ్మరంగా డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు
- రూ.6,500 కోట్లతో చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రాజెక్టు కింద ఐదు రిజర్వాయర్ల నిర్మాణం
- సింగరాజుపల్లి, గొట్టిముక్కల రిజర్వాయర్లు 95 శాతం పూర్తి
- సాగులోకి రానున్న 3.50 లక్షల ఎకరాలు

IVలో..


తుది దశ పనుల్లో గొట్టిముక్కల రిజర్వాయర్

కరువు ప్రాంతమైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో జల సిరులు పారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన దీనిని రూ.6,500 కోట్లతో పనులు చేపట్టింది. ఈ ఎత్తిపోతల ప్రాజెక్టు కింద ఐదు రిజర్వాయర్లు (సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి, కిష్టరాంపల్లి, శివన్నగూడెం) చేపడుతున్నారు. ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సింగరాజుపల్లి, గొట్టిముక్కల రిజర్వాయర్లు 95 శాతం పూర్తి కాగా, శివన్నగూడెం 60, చింతపల్లి, కిష్టరాంపల్లి 35 శాతం పనులు పూర్తయ్యాయి. ఇవి పూర్తయితే దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల్లో 3.50 లక్షల ఎకరాలు సాగులోకి రానున్నాయి.

*– దేవరకొండ, జూలై 3*